

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
బుధవారం | నవంబర్ 22 2023 | www.navatelangana.com

పోటాపోటీ..!

- వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోరు
- రంగంలో కీలక నేతలు
- జోరుగా సాగుతున్న ప్రచారం
- నేతల మధ్య మాటల యుద్ధం
- గెలుపు కోసం ఎత్తులు పై ఎత్తులు

వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు నువ్వా-నేనా అన్నట్టు తలపడుతున్నాయి. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కీలక నేతలు పోటీ చేస్తుండడంతో ఇరు పార్టీల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. పోటీలో హేమహేమీలు ఉండడం కూడా పోటీని మరింత రక్తి కట్టిస్తోంది. ప్రతి నియోజకవర్గాన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల అగ్ర నేతలు ఓ విడత ప్రచారం పూర్తి చేశారు. ప్రచారంలో నేతలు మాటల తూటాలు పేల్చుతున్నారు. ఈ వారంలో మళ్లీ అగ్ర నేతల పర్యటనలు ఉన్నాయి. వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఉన్న పొలిటికల్ వార్‌పై కథనం.

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

2లో...



ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల సమీక్ష

- రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు సమీక్ష జరిపారు. ఎన్నికల ఏర్పాట్ల పర్యవేక్షణకు రాష్ట్ర వ్యయ పరిశీలకులు బాలక్రిష్ణ, ఐఆర్ఎస్, రాష్ట్ర పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా, ఐపీఎస్ లు మంగళవారం రంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)కు చేరుకోగా, జిల్లా ఎన్నికల అధికారి భారతి హెూలీకేరీ, రాచకొండ పోలీస్ కమిషనర్ డి.సి.చౌహాన్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌లతో కలిసి వారికి స్వాగతం పలికారు.

కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కంట్రోల్ రూమును సందర్శించారు. మీడియా సెంటర్ లో రికార్డింగ్‌ను, ఎంసీఎంసీ కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు.

చెక్ పోస్టుల వద్ద ఎస్ఎస్‌టీ బృందాల పని తీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూంలో జీపీఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌కు చేరుకుని, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భారతి హెూలీకేరీ, రాచకొండ పోలీస్ కమిషనర్ డిసి చౌహాన్‌తో పాటు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల వ్యయ పరిశీల కులు ప్రియరంజన్ శ్రీవాస్తవ, వినోద్ కుమార్ అహిర్వార్, శంకర్ గుప్తా, జనార్ధన్, పోలీస్ పరిశీలకులు ఉత్పల్ కుమార్ నస్కర్, అజిత్ సింగ్ యాదవ్ లతో భేటీ అయ్యి వారిని పరిచయం చేసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం మిగతా 2లో...

నియోజకవర్గం ఆడబిడ్డగా దీవించండి



- తెలంగాణ అభివృద్ధికి బాటలు వేస్తున్నాం
- పనులను చేస్తున్నాం. ఓట్లను అడుగుతున్నాం
- మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరం ఆడబిడ్డగా తనను మరోసారి దీవించాలని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి కోరారు. మంగళవారం మహేశ్వరం మండలంలోని డబిల్గూడ, మన్సాన్‌పల్లి, కొత్తతండా, ఉప్పుగడ్డతండా, కేబీతండా, మైలార్వాయితండా, గంగారం తండా, గంగారం, సిరిగిరిపురం, హర్షగూడ, మంఖాల్‌లలో జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరి నాథ్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో మంత్రికి బతుకమ్మలు, పోతరాజుల విన్యాసాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజన ప్రజలకు స్వయం పాలనను అందిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నట్టు తెలిపారు. మూడవ సారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అమలు చేసే మేనిఫెస్టోను వివరించారు. గ్రామాలలో ఎన్నికల ప్రచారానికి వస్తే తనకు పూల వర్షం ఎలా కురిపిస్తున్నారో ప్రజలు తనకు ఓట్ల వర్షం కురిపించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. మహేశ్వరంలో నియోజక వర్గంలో ఇష్టం లేకున్నా వచ్చి ఎన్నికలలో నిలబడ్డ నాయకులను నామరూపాలు లేకుండా ఓడించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.

మిగతా 2లో...

తాండూర్‌లో రూ.40లక్షలు పట్టివేత

- బైక్‌పై తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు
- తాండూర్ సీఐ రాజేందర్‌రెడ్డి
- పట్టణంలో విస్తృతంగా తనిఖీలు

5లో...

చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్
- మున్సిపాలిటీ పరిధిలో రోడ్ షోలో ప్రజల నీరాజనం
- గెలుపు కాదు మెజారిటీ సాధిస్తామని ధీమా

8లో...

ఆదరిస్తే అభివృద్ధి చేస్తా

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య
- కమ్యూనిస్టుల వారసత్వాన్ని కొనసాగించాలి
- జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సామెల్
- ఇబ్రహీంపట్నం మండలంలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్య కోరారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపటనం మండలంలోని ఉప్పరిగూడ, పోచారం, పెద్దతుండ్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి సీపీఐ(ఎం) పునాది వేసిందన్నారు. నియోజవర్గాన్ని అన్నిరంగాల్లో కమ్యూనిస్టులే అభివృద్ధి చేశారన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల హబ్‌గా మార్చామన్నారు. విద్యారంగానికి అభివృద్ధి చేశామన్నారు. పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఇంటర్ కళాశాల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల మిగతా 2లో...



హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు

నవతెలంగాణ-శంషాబాద్

హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు శిక్ష పడింది. ఈ ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ. శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన నక్క మంజుల భర్తను వారి బంధువులు ఆమె హత్యకు మూడు నెలల ముందు హత్య చేశారు. ఈ విషయంలో రాజీ కుదుర్చుకొని మూడున్నర లక్షల రూపాయలు ఆమెకి ఇచ్చారు. అప్పటినుంచి మతురాలి అత్త, శంకరమ్మ, మామ మల్లయ్య, బావ రమేష్ అనే ముగ్గురు కూడా మృతురాలిని డబ్బుల విషయంలో హింసించడమే కాకుండా, ఆమె వ్యక్తిత్వం కూడా మంచిది కాదని అవమానించారు. పథకం ప్రకారం ఆమెను హత్య చేయాలని తేదీ 25.07. 2017 రోజు రాత్రి అందాజా 9 గంటల సమయంలో నిందితులు అయినపై ముగ్గురు వ్యక్తులు మృతురాలి ఇంటికి వెళ్లారు. ఉద్దేశపూర్వకంగా చంపాలనే ఉద్దేశ్యంతో ఆమెను తిట్టి, గొడవపడి, అందరూ కలిసి ఆమె మీద కిరోసిన్ పోసి నిప్పంటించారు. దీంతో ఆమె ఆ మంటలు తాళలేక అరవడంతో చుట్టుపక్కల వాళ్ళు వచ్చి తీవ్ర గాయాలైన ఆమెను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ తేదీ 30.07.2017 రోజున చనిపోయింది. ఈ సంఘటనలో శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెం. 334/2017 యు/ఎస్ 498(ఏ), 302 ఐపిసి కేసు నమోదు చేసి, అదే సంవత్సరం జూలై 27రోజున ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, జైలుకి పంపించారు. ఈ కేసు విచారించిన రంగారెడ్డి జిల్లా కోర్టు సోమవారం ఇద్దరు నిందితులు నక్క శంకరమ్మ, నక్క రమేష్‌లకు జీవిత ఖైదు శిక్ష విధించింది. మరో నిందితుడు మల్లయ్య మరణించాడు.

కారును ఢీ కొట్టిన లారీ

- డ్రైవర్ పై కేసు

నవతెలంగాణ-శంషాబాద్

కారును ఢీకొన్న ఘటనలో లారీ డ్రైవర్‌పై కేసు నమోదైంది. ఈ ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం యూసఫ్‌గూడ కు చెందిన ఎండి హనీఫ్ నందిగామ మండలం మేకగూడ నుంచి కారులో శంషాబాద్ వైపు వస్తున్నాడు. పెద్ద షాపూర్ నేషనల్ హైవే పెట్రోల్ పంపు వద్దకు రాగానే వెనుకాల నుంచి లారీ వేగంగా ఢీకొట్టడంతో కారు పాడైంది. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-శంషాబాద్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని కాచారం గ్రామానికి చెందిన తాళ్ల నరసింహ (45) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. ఈనెల 19వ తేదీన ఆయన మేనకోడలు వివాహం మద్దూరులోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. అక్కడ పనులు ముగించుకొని తన బావ సంతోష్‌కుమార్‌తో కలిసి ఆటోలో తెల్లవారుజామున నాలుగున్నర గంటల సమయంలో స్వగ్రామం కాచారానికి బయలుదేరారు. రాయన్నగూడ చౌరస్తా - అమడపూర్ వెళ్లే దారిలో నిద్రమత్తులో అదుపుతప్పి చెట్టుకు ఆటోను ఢీకొట్టారు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గాయపడిన ఆయనను శంషాబాద్‌లోని ట్రైడెంట్ హాస్పిటల్‌కు తరలించారు. అతను చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతిచెందారు. కుటుంబ సభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-మియాపూర్

అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ నినాదామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌లో మొవ్వ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో ఎమ్మెల్యే గాంధీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు, ఆయా బస్తీ కమిటీ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

పోటాపోటీ..!

వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇరు పార్టీల నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తుకుంటున్నారు. వికారాబాద్ నియోజకవర్గ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మధ్య ప్రధాన పోటీ ఉంటుంది 2018 ఎన్ని కల్లో వీరి మధ్య గట్టి పోటీ ఉన్న స్వల్ప మెజారిటీతో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ ఓడిపోయారు. ఇప్పటికే ఆయా పార్టీల అగ్ర నేతలు సైతం ప్రచారంలో పాల్గొన్నారు. వికారాబాద్ నియోజకవర్గం వికారాబాద్, మర్పల్లిలో మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్ కుమార్‌పై విమర్శలు చేశారు. దీనికి ప్రసాద్‌కుమార్ స్పందిస్తూ కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఇద్దరి నేతల మధ్య మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

తాండూర్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉన్నారు. కాంగ్రెస్ నుంచి డీసీసీబీ చైర్మెన్ మనోహర్‌రెడ్డి పోటీలు ఉన్నారు. ఇక్కడ నుంచి పోటీ ఇద్దరి మధ్య తీవ్రంగా ఉంది. ఇద్దరు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు.

కొడంగల్ నియోజకవర్గంలో కీలక నేతలు పోటీ చేస్తున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మధ్య పోటీ తారాస్థాయిలో ఉంది. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి రేసులో ఉన్న కారణంగా ఇక్కడ పోటీ రసవత్తంగా మారింది. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఓడించడానికి బీఆర్ఎస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. రేవంత్‌ను గెలిపించడానికి మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. స్థానికంగా ఆయనకు మంచి పేరు ఉండడంతో రేవంత్ గెలుపు బాధ్యతను ఆయన తీసుకున్నారు.

పరిగి నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి మధ్య గట్టి పోటీ ఉంది. ఇరువురు నేతలు ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా మహేశ్‌రెడ్డి ప్రచారం చేస్తుంటే.. ప్రభుత్వ వైఫల్యాలే ఎజెండాగా రామ్మోహన్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఇద్దరు నువ్వా-నేనా అన్నట్టు పోటీ పడుతున్నారు. ఏదిఏమైనా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ ఉంది. జిల్లా ప్రజలు ఎవరి వైపు ఉంటారో తెలియాలంటే ఫలితాలు వచ్చే వరకు వేచిచూడాల్సిందే.

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన ఏర్పాట్ల గురించి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భారతి హెూలీకేరీ రాష్ట్ర పరిశీలకులకు వివరించారు. జిల్లాలో ఎనిమిది నియోజకవ ర్గాలలో 209 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీలో ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అన్ని సెగ్మెంట్లకు ఈవీఎంలు, పోలింగ్ సిబ్బంది కేటాయింపులకు సంబంధించిన ర్యాండమైజేషన్ సైతం పూర్తయ్యిందని తెలిపారు.

జిల్లాలో 3453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో నియోజకవర్గానికి 5 చొప్పున 40 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు.

సి-విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 368 పరిష్కారించినట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 80 ఏండ్లకు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు, నలభై శాతానికి పైగా వైకల్యం కలిగిన వికలాంగ ఓటర్లు ఇంటి నుంచి ఓటు వేసేందుకు వీలుగా దరఖాస్తులు చేసుకున్నారని, ఈ మేరకు వారి ఇండ్ల వద్దకే బృందాలను పంపించి ఓటింగ్ జరిపేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఇన్ కాం టాక్స్ శాఖ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులు, జీఎస్టీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం ఆడబిడ్డగా దీవించండి






(మొదటి పేజీ తరువాయి)


బీఆర్ఎస్ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి రాగానే అసైన్డ్ భూమి ఉన్న వారికి పట్టాహక్కులను కలిపిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ, ఇన్‌చార్జి ఎంపీపీ సునితా ఆంధ్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా రైతుసమన్వయ సమితి నాయకుడు కూనయాదయ్య, బీసీ సెల్ నియోజక వర్గం అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య, కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు లచ్చానాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, రంగారెడ్డి జిల్లా కమిటీ చైర్మన్ మది కరుణాకర్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు థామస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదరిస్తే అభివృద్ధి చేస్తా



(మొదటి పేజీ తరువాయి)

ఫలితంగానే నెలకొల్పారన్నారు. డిగ్రీ కళాశాలలను 15 ఏండ్ల క్రితమే స్థాపించామన్నారు. కానీ నేటికీ సొంత భవనం పూర్తి చేయలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీటిని సాధించి పెట్టామన్నారు. భూముల పంపిణీ చేసి, ఆత్మగౌరవాన్ని పెంచా మన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ.. ఇబ్రహీంప ట్నంలో సీపీఐ(ఎం)ను గెలిపించి కమ్యూనిస్టుల వారసత్వాన్ని కొనసాగించాలని కోరారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతం పోరాటాల పురిటిగడ్డగా పేరుగాంచిందన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలే ఆ పేరు తెచ్చిపెట్టాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు బీసీ అభ్యర్థిని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, మండల కార్యదర్శి జంగయ్య, మండల నాయకులు రామకృష్ణారెడ్డి, వెంకటేష్, బుగ్గరాములు, పీఎన్ఎం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చరణ్, శ్రీకాంత్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.





లక్ష మెజార్టీతో ప్రకాష్‌గౌడ్ గెలుపు ఖాయం

- మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్
- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో విస్తృత ప్రచారం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని నాలుగోసారి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ లక్ష మెజార్టీతో గెలవడం ఖాయం అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మద్దతుగా డివిజన్‌లో ప్రచారం చేశారు. మార్కండేయనగర్ బస్తీలో ఇంటింటికీ తిరుగుతూ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నూతన మేనిఫెస్టో ప్రజలకు వివరించి ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రేమ్ దాస్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేసిన అభివృద్ధి రేపు ఆయన విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. డివిజన్‌లోని ప్రతి బస్తీలో మౌలిక వసతులు కనిపించిన ఘనత ప్రకాష్‌గౌడ్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నియోజకవర్గం రూపు రేఖలే మారిపోయాయని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన నూతన మేనిఫెస్టోలో ఆసరా పింఛన్ల పెంపు, వంట గ్యాస్ సబ్సిడీ, పేదలకు ఇండ్ల స్థలాలు, ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ల పెంపు, కేసీఆర్ బీమా, మొదలైనవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. ఈ ప్రచారంలో స్థానిక నాయకులు వెంకటేష్, సోమ శ్రీనివాస్ గుప్తా, ఏరువ సత్యనారాయణ, వీడం రమేష్, కోట పవన్, సురేష్, ధనుంజయ, చిన్న పాల్గొన్నారు.

అత్తాపూర్ డివిజన్‌లో..

డివిజన్ పరిధిలోని హైదర్‌గూడ, పాండురంగనగర్ బస్తీలలో పార్టీ అభ్యర్థి ప్రకాష్ గౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పురం శ్రీరామ్ రెడ్డి, వనం శ్రీరామ్‌రెడ్డి, మిద్దెల సురేందర్‌రెడ్డి, సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన నూతన మేనిఫెస్టోను ప్రజలందరూ వివరించి పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌రెడ్డి, చిత్తారి, వెంకటేష్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలనలో మూడు కొట్లాటలూ, ఆరు కేసులు



- గ్రామాల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమి లేదు
- కండ్ల ముందున్న అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- యువతకు ఉపాధి లక్ష్యంగా భవిష్యత్ పాలన
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

కాంగ్రెస్ పాలనలో మూడు కొట్లాటలూ, ఆరు కేసులతో నాయకులకు పోలీస్ స్టేషన్ పైరవీలు తప్పా అభివృద్ధిపై సోయే ఉండేది కాదని బీఆర్ఎస్ల చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మండలంలోని గొల్లపల్లి, ధర్మసాగర్, ఖానాపూర్, రేగడి ఘనపూర్, దేవరంపల్లి, నాంచేరి, కిష్టాపూర్ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలె యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్కు ఓటేసి 60 ఏండ్ల పడ్డగోస మళ్లీ పడొద్దన్నారు. కాంగ్రెస్ను నమ్మిన కర్నాటక ప్రజలు, రైతులు ఆగమైతున్నారని అన్నారు. కరెంటు లేక పంటలు ఎండుతున్నాయనీ, 3 గంటల్లో 30 సార్లు ట్రిప్పుల పరిస్థితి మనం తెచ్చుకోవద్దన్నారు. బీఆర్ఎస్తోనే మరింత అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కండ్ల ముందు కనబడుతున్న అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజార్టీతో గెలిపిస్తే ఓటు వేసిన వారంతా గర్వపడేలా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, నరహరి రెడ్డి, కొత్త కాపు శ్రీలత ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యశంకర్, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, ఎంపీటీసీ సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రమణారెడ్డి, ఎదిరి రాములు తదితరులు పాల్గొన్నారు.



ధారూరు : ధారూర్ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన తిమ్మనగర్లో మంగళవారం ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్ కుమార్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు.

చేవెళ్లలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా

నవతెలంగాణ-శంకర్పల్లి

చేవెళ్లలో మరోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని సింగపూర్, సింగపూర్ టవర్, క్రిస్టల్ గార్డెన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. చేవెళ్ల ప్రజలు మరొకసారి కాలే యాదయ్యను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తాడని



తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు చంద్ర మౌళి, శ్వేతా పాండురంగారెడ్డి, సంధ్యారాణి అశోక్ కుమార్, చంద్రమౌళి కో ఆప్షన్ సభ్యులు మహమూద్, మహిళలు, రఘునందన్ రెడ్డి, టంగుటూరు శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

PUBLIC NOTICE

The General public is hereby infomed that our clinet Shriram Finance Limited LB.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Shaik Shahid, S/o. Sk Mahaboob Ali,** approached our client for finance and accepted to deposit his title deeds in respct of his property i.e. All that the Open Plot No.71 South Part, admeasuring 759 Sq.yards or 634.59 Sq.mtrs, in Survey Nos.12/1, 12//R, 12/1/P, 12/2, 122/P, 12/3, 12/3/P, 12/4, 124P, 12/10/P and 12/16P, Situated at Pigliupur Village and Grampanchayat, Abdullapurmet Mandal, Ranga Reddy District, under Piglipur Grampanchayath and Bounded as follows:

NORTH : Plot No.71 North Part
SOUTH : 40 Wide Road
EAST : Plot No.72
WEST : Plot Nos.70 & 66

towards security for the lon availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will procecd with the transaction.

S. SRINIVAS RAO
A. SUPRIYA
ADVOCATES
H.No. 2-19/A/10/A, Balaji Enclave
Extn, East Kalyanpur, Uppal,
Hyderabad-500039
Cell: 9948104019

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, CHEVELLA, AT: CHEVELLA
I.A.NO. 86 OF 2023
IN
O.S.NO. 52 OF 2022

BETWEEN:-
SMT. YENKAPALLY LAXMAMMA
...PETITIONER/PLAINTIFF
AND
BANTU ANJAIAH & OTHERS
..RESPONDENTS/ DEFENDANTS

To,
SMT.KANAKAMAMIDI LAXMAMMA W/O.K.NARSIMLU D/O.LATE BANTU ANJAIAH, Aged about: 68 years, Occ: Household, R/o.H.No. 1-1, Tholkatta Village, Moinabad Mandal Ranga Reddy District.
RESPONDENT/DEFENDAN.NO.4

NOTICE

Please take notice that the plaintiff has filed suit for Partition and Separate Possession against the defendants and the above I.A was posted on 06/12/2023 for your appearance. So you are hereby informed to appear before the said Hon'ble Court on **06/12/2023** at **10:30 A.M**, failing which the above matter will be decided in accordance with law.

(BY ORDER OF THE COURT)
Sd/-
B.SRISAILAM,
ADVOCATE
Office at Hyderabad Main Road,
Floor, Beside Market Yard
Complex, Chevella, Ranga Reddy
District, Call : 9908782261

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT HAYATHNAGAR
O.S.No. 837 of 2023

Between:-
Smt. Bodusu Ailamma and others
.....Plaintiffs
AND
All concerned
.....Defendants

To,
All Concerned

Please take notice that the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heir of Late Late Bodusu Maheshwar @ Parvathalu, who died on 24-05-1998 in respect of Suit Schedule Property and the same has been posted on 01-12-2023. If any person(s) having any objection or claims, they may appear on **01-12-2023 at 10:30 AM,** either in person or through advocate, Otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE PROPERTY

All that the open land bearing plot No. 2, admeasuring 196 Sq.Yds, in Survey No. 158, Abdullapurmet Village, Hayathnagar Mandal (presently Abdullapurmet Mandal), Ranga Reddy District, and bounded by :

North : 25'Ft wide road
South : National Highway No. 9
East : Plot No. 3
West : Plot No. 1

**\\ By order of the court **
M/s. K. Surender Reddy
Advocates
Plot No. 31, Sushma Sai Nagar,
Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

PUBLIC NOTICE

The general public hereby informed that of **ENDURPARTI HEPSIBA W/O, ENDURPARTI ISAIAH** aged about 43 years, Occ: Pvt., employee, R/o House No. 7-110, Dragah Khaliz, Khan Village, under Bandlaguda Jagir Municipality, Gandipet Mandal, Ranga Reddy Dist., has approached the Shriram Finance Ltd., Ameerpet Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to ENDURPARTI HEPSIBA W/O. ENDURPARTI ISAIAH and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY-A

First Legal Opinion in respect of till that the House No. 7-110 (1260401362), admeasuring 152 Sq.Yds., built-up area 200 SR., of ACC., situated at Dragah Khali., Khan Village, under Bandlaguda Jagir Municipality, Gandipet Mandal, conga Reddy Dist., and bounded by:-
NORTH: HOUSE No.7-105. **SOUTH**: Road. **EAST** : HOUSE No.7- 109 **WEST**. House No.7-111

By
R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple,
Kukatpaly, Hyderabad - 72.
Cell.: 9391093566, 8519985749
Email :
Venkateshwarraoadv@gmail.com

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, CHEVELLA, AT: CHEVELLA
O.S.NO. 52 OF 2022

BETWEEN:-
SMT.YENKAPALLY LAXMAMMA
....PLAINTIFF
AND
BANTU ANJAIAH & OTHERS
.....DEFENDANTS

To,
SMT. KANAKAMAMIDI LAXMAMMA W/o.K NARSIMLU D/O. LATE BANTU ANJAIAH, Aged about: 68 years, Occ: Household, R/o.H.No. 1-1, Tholkatta Village,Moinabad Mandal, Ranga Reddy District
DEFENDANT NO.4

NOTICE

Please take notice that the plaintiff has filed suit for Partition and Separate Possession against the defendants and the above suit was posted on 06/12/2023 for your appearance. So you are hereby informed to appear before the said Hon'ble Court on **06/12/2023** at 10:30.A.M, failing won the above matter will be decided in accordance with law.

(BY ORDER OF THE COURT)
Sd/-
B.SRISAILAM,
ADVOCATE
Office at Hyderabad Main Road,
Floor, Beside Market Yard
Complex, Chevella, Ranga Reddy
District, Call : 9908782261

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Ramavat Sharath Kumar, S/o Late Ramavath Shankar, aged about 24 Years Occ:- Labour, R/o H.No. 1-133, Chennareddyguda Village, Manchal Mandal, Rangareddy District-501508, Telangana State,** has approached M/s Shriram Finance Ltd, Chikkadapally Branch, Hyderabad for depositing his title deeds Doct.No. 14181/2023 dated 10-10-2023 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to **Sri. Ramavat Sharath Kumar, S/o Late Ramavath Shankar,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the Piece and Parcel of 2/3' Joint Undivided Shares Released of the House bearing No. 3-12, admeasuring area 72 Sq.Yds, or its equivalent to 60.20 Sq.Mtrs having its Plinth area 110 Sft., Roof with ACC Zinc Sheets, situated at Chenna Reddy Guda Village (Gramakantham), Manchal Mandal, Ranga Reddy District, Telangana State and Bounded as follows: **North**: 12'0 Wide Road **South** : House of R. Jawaharlal **East** : House of R.Lala **West** : House of R.Raju

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling
Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Sri. Embadi Sai Nikhil, S/o. Embadi Thirupathi, approached our client for finance and accepted to deposit his title deeds in respct of his property i.e. All that the Open Plot No.57, admeasuring 150 Sq.yards or 125.419 Sq.mtrs, in Survey Nos.278/AA& 278/AA, Situated at Mangalpally Village, Ibrahimpatan Mandal, Ranga Reddy Dist and Bounded as follows:

NORTH : Plot No.55 part
SOUTH : Plot No.58
EAST : Plot No.54
WEST : 30 ft Wide Road

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will procecd with the transaction.

S. SRINIVAS RAO
A. SUPRIYA
ADVOCATES
H.No. 2-19/A/10/A, Balaji Enclave
Extn, East Kalyanpur, Uppal,
Hyderabad-500039
Cell: 9948104019

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
O.S.NO. 872 OF 2023.

Between:-
Lakshmi Bai @ Namthota Lakshmi Bai & others
.....Plaintiffs
AND
Tahsildar Abdullapurmet Mandal & another
..... Defendants

To,
All Concerned
.....Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against the Defendants herein to declare them as the legal heirs of deceased N.Kishan Rao, S/o.Late N.Sham Rao and Consequently to declare the Plaintiffs No.2 to 4 as the absolute owners and possessors of the suit schedule property having acquired the same by virtue of regd. Release Deed vide Doct.No.8896/2021, regd. in S.R.O. Vanasthalipuram, executed by the Plaintiff No.1. The above suit is posted to 12-12-2023. You are hereby summoned to appear before the Hon'ble Court on **12-12-2023**, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of Open Land bearing Plot No.558, admeasuring 200 sq. yards or 167.23 sq. meters, in Survey Nos.34, 35, 44, 46 to 50, situated at A.V. Nagar-I of Turkayamjal Village and Municipality, Previously Hayathnagar Revenue Mandal, Presently Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, Telangana State and bounded by:

NORTH : Plot No.557
SOUTH : Plot No.559
EAST : 30' Wide Road
WEST : Plot No.515

(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar,
Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
బుధవారం | నవంబర్ 22 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణి,నవాబ్‌పేట్ జడ్పీటీసీ కాలె జయమ్మ



నవతెలంగాణ-షాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణి, నవాబ్‌పేట్ జడ్పీటీసీ కాలె జయమ్మ, షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి సతీమణి పట్నం సాన్వీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం షాబాద్‌లో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ జడల లక్ష్మీ, సర్పంచులు బోరాంచ రమ్యకృష్ణరాంచంద్రారెడ్డి, మంగమ్మ, కేతన, దర్శన్, జంగయ్య నాయకులు జడల రాజేందర్‌గౌడ్, ఇమ్రాన్, సత్యనారాయణ, ముఖ్రాంఖాన్, సంజీవ, తదితరులున్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యం

- శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యమని శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి నవపేట్ ఎంపీపీ కాలె భవాని, జన్వాడ సర్పంచ్ గౌడి చర్ల లలిత నరసింహ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని జన్వాడ గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటినుంచీ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. చేవెళ్ల ప్రజలు మరొకసారి కాలె యాదయ్యను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలవర్తి పాపారావు, ఎంపీటీసీ నాగేందర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో అభివృద్ధి పనులు చేసిన సబితమ్మను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలి

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
- ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు







నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇచ్చి, భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండలంలోని దన్నారం గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలనీ ఆ గ్రామ సర్పంచ్ శ్రీదేవి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో పరిశ్రమలు, ఐటీ, ఫార్మా సంస్థలు, బహుళ జాతి కంపెనీలు, నలువైపులా నగరం విస్తరణ, మెట్రో నగరాల్లో పోల్చుకుంటే మెరుగైన ఉపాధి అవకాశాలు ఇక్కడ ఉన్నాయన్నారు. ఒకప్పుడు గ్రామీణ వాతావరణమున్న మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. విద్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు, మన ఊరు- మనబడి కార్యక్రమాలు, ఇంటింటికి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ రైతుబంధు, ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రతీ లబ్దిదారుడికీ అందేలా కృషి చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసిన సబితమ్మను మరోసారి అధిక ఓట్లు వేసి, మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పిట్టల పాండు, ఢిల్లీ శ్రీధర్, ఉప సర్పంచ్ మంద పాపమ్మ, సీనియర్ నాయకులు మంద నరసింహ, ఎస్సీ సెల్ నాయకులు వీ. రమేష్, వార్డు సభ్యులు పిట్టల మల్లేష్ తలారి పర్వతాలు వి. యాదమ్మ రమేష్ నాగేష్, గ్రామ అధ్యక్షులు కరుణాకర్, నాయకులు గులివి జైపాల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూటకో పార్టీ మార్చే నాయకుల మాటలు నమ్మొద్దు

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య
- కరోనా విపత్కర పరిస్థితిలో ప్రజలకు సేవలు అందించని ఇతర పార్టీల నాయకులకు ఎన్నికలప్పుడూ మాత్రమే ప్రజలు గుర్తుకు వస్తారా? : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్



నవతెలంగాణ-ఆదిభట్ల

పూటకో పార్టీ మార్చే నాయకులు మాటలు నమ్మొదని సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య అన్నారు. మంగళవారం ఆదిభట్ల మున్సి పాలిటీలోని కొంగరకలాన్, ఆదిభట్ల , బొంగళూర్, పటేల్‌గూడ, మంగల్‌పల్లి గ్రామాల్లో సీపీఐ(ఎం) నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజల కోసం పోరాడే ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికలు వచ్చినప్పుడు తప్ప ప్రజల మధ్యకు రానీ అభ్యర్థులు ఊరురా తిరుగుతున్నారనీ విమర్శించారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో ప్రజలందరూ ఇబ్బంది పడుతుంటే కనిపించని బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజల వద్దకు రావడం సిగ్గుచేటు అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ పోరాటాలు నిర్వహించిన ఘనత సీపీఐ(ఎం) పార్టీకే ఉందన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య, పీఏసీఎస్ చైర్మెన్, ఎంపీపీగా, జడ్పీటీసీగా మంచాల మండలంలో ప్రజా ప్రతినిధిగా నిజాయితీగా సేవలందించారని తెలిపారు. మంచాల మండల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు నందించిన అనుభవం ఉన్న వ్యక్తి కామ్రేడ్ పగడాల యాదయ్య అని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా అవకాశమిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఆదిభట్ల మున్సిపల్ నాయకులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జంగయ్య, జగదీష్, బుగ్గ రాములు, తులసిగారి నరసింహ, ఎల్లేష్, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామైన భీంభరత్





నవతెలంగాణ-షాబాద్

విద్యార్థుల పోరాటాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ వాటితోనే అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. మంగళవారం నాగర్‌రీడ, తాళ్లపల్లి, లక్షారావుగూడ, వెంకమ్మగూడ, తిమ్మారెడ్డిగూడ, ఎట్లఎర్రవల్లి, మక్తగూడ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, బొబ్బిలిగామ, ఉబగుంట, కొమరబండ, కేశవగూడ గ్రామాల్లో టీపీసీసీ ప్రధానకార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ధర్మం వైపు నిలుస్తుందని ప్రజలు గమనించి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలతో ప్రజలు విసుగు చెందుతున్నారనీ, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఎవరు ఎన్ని జిమ్మికులు చేసినా రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. అవినీతి పాలన అంతం కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందన్నారు. 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి అప్పటీ యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృతజ్ఞతగా సోనియమ్మకు రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి కానుకగా ఇద్దామన్నారు. తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటేసి, భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానన్నారు. చేవెళ్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ ఏబ్లాక్ అధ్యక్షురాలు పీసరి అనితారెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, పొన్న జయమ్మవెంకట్ రెడ్డి, అశోక్, మల్లేష్, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అశ్వక్లీ, డీసీసీ ప్రధానకార్యదర్శి భార్గవరామ్. నాయకులు తమ్మలి రవీందర్, పీసరి వెంకట్‌రెడ్డి, పెంటారెడ్డి, రాహుల్ గుప్తా, యాదయ్య, చెన్నయ్య, సుభాష్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- ప్రజల మన్ననలు పొందుతున్న సీఎం కేసీఆర్
- తనకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు విఘ్నేష్ గౌడ్ కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు, ప్రజలకు భరోసా కల్పించే మరికొన్ని సంక్షేమ పథకాలు అమలకు చేసి, వారి గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారని తెలిపారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అగమైన తెలంగాణ 10 ఏండ్ల పాలనలోనే ప్రగతి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షులు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, నడిమెుల్ల లావణ్యాశంకర్, మోహన్‌రెడ్డి, వెంకటేశం గుప్తా, మాజీ ఎంపీపీ బాల్‌రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
బుధవారం | నవంబర్ 22 2023 | www.navatelangana.com

ఎంపీ సమక్షంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-బంట్వారం

ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రానికి చెందిన బీజేపీ మండల నాయకుడు ఏనుగుల శివకుమార్ మరో 15 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీ వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఎంపీ మాట్లాడుతూ..ఎన్నికలో నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆనంద్ గెలుపు కోసం అందరం ఏకమై ప్రజల దీవెనలతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాములు యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే.. చిమ్మచీకట్లే..!



- బీఆర్ఎస్‌ను కాపాడుకోకపోతే ఇబ్బందులే
- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- మీకు అండగా నేనుంటా
- పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి



నవతెలంగాణ-దోమ

రైతులు బాగుంటే కాంగ్రెస్ చూసి ఓర్వలేక రైతుబంధు ఆపాలని ఎన్నికల అధికారులకు లెటర్లు పెడుతున్నారని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం దోమ మండల పరిధిలోని కిష్టాపూర్, రాకొండ, దోమ, పాలేపల్లి, ఐనపూర్, ఊటుపల్లి ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ.. 2004 నుంచి 2014 వరకు కేసీఆర్ కన్న ముందు కాంగ్రెస్సోల్ల పరిపాలనలో కరెంటు కష్టాలు వర్ణించలేనివన్నారు. కాంగ్రెస్ 24 గంటల కరెంటు ఎప్పుడైనా ఇచ్చిందా.... అర్ధరాత్రి, అపరాత్రికి కరెంటు ఇచ్చేది. అది కూడా నాణ్యమైన కరెంట్ కాదున్నారు. కాలిపోయిన మోటర్లు, పేలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు గురించి ఒకసారి గుర్తు చేసుకోండని అన్నారు. మళ్ళీ కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కాంగ్రెస్ పవర్ వచ్చిందంటే... మనకు పవర్ కట్టే... ఈ లైట్లు వెలుతురు చూసి ఇప్పుడు సంబర పడుతున్న మనం మళ్ళీ కాంగ్రేస్ వల్ల చిమ్మచీకట్లు వస్తాయని గుర్తుచేశారు. ధరణితో మీ భూముల రక్షణ మీ బొటన వేలికి వచ్చిందా... లేదా... ఒకసారి ఆలోచన చేయాలని మన భూములకు భద్రత కల్పించారన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుకోకపోతే ఇబ్బందులు పడతామని బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేషం, సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ ప్రభాకర్ రెడ్డి, రైతు సమితి అధ్యక్షులు లక్ష్మయ్య, కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా, మండలాధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ ఎంపీపీ రాజగోపాలచారి, నాయకులు కృష్ణ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, డప్పు శేఖర్, యాదయ్య రమేష్, శ్రీనివాస్ రెడ్డి, మైను, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తాండూరులో రూ.40 లక్షలు పట్టివేత

- తాండూరు పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

తాండూరులో వాహనాల తనిఖీలు సందర్భంగా బైకుపై వస్తున్న ఇద్దరు వ్యక్తుల దగ్గర నుండి రూ. 40 లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి తెలి పారు. వాహనాలను తనిఖీలు చేస్తున్న సందర్భంగా బస్టాండ్ సమీపంలో పట్టుకున్నామన్నారు. పెద్దేముల్ మండలం మారేపల్లిలోని సుమిత్ర కాటన్ మిల్లుకు చెందిన వినయ్‌గార్గ్, వీరారెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు రూ. 40 లక్షలను రెండు బ్యాగుల్లో తీసుకెళ్తున్నారు. పోలీసుల తనిఖీల్లో భాగంగా నగదును స్వాధీనం చేసు కున్నట్లు సీఐ తెలిపారు. నగదును ఎక్కడికి తరలిస్తున్నారని విషయంపై ఆరా తీస్తున్నామని తెలిపారు. సీజ్ చేసిన రూ. 40 లక్షలను స్క్రీనింగ్ కమిటీ సభ్యులకు అప్పగిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని జింఖానా గ్రౌండ్‌లో ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిథులుగా సీఎం కేసీఆర్ హాజరు కానున్నారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను మహేష్ రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సయ్యద్ పల్లి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రాములు, బీఆర్ఎస్‌నాయకులు ప్రవీణ్‌రెడ్డి, భల్లాల తదితరులున్నారు.

చైతన్య విద్యార్థులకు 'నాసా' కిట్లు అందజేత

- విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రవేత్తలుగా ఎదగాలి
- డీఎస్పీ శేఖర్ గౌడ్



నవతెలంగాణ-తాండూరు

విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రవేత్తలుగా ఎదగాలని తాండూరు డీఎస్పీ శేఖర్‌గౌడ్ అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్లను డీఎస్పీ శేఖర్ గౌడ్ అందజేశారు. ప్రతి ఏడాది నాసా పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరుచుచున్న శ్రీ చైతన్య స్కూల్ తాండూరు విద్యార్థులకు డీఎస్పీ నాసా కిట్లను అందజేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. గతంలో లాగానే శ్రీ చైతన్య విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ప్రాజెక్టులను తయారు చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు శ్రీనిధి, తన్మయి, శాన్వి, త్రివేణి, సాహితి, ఫాతిమా, ఫరేహా, విఘ్నేష్, నోమాన్, నిహాల్, ప్రజ్వల్, ఆదిత్య, తరుణ్, సందీప్, మణికంఠ, దక్షలకు పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీయం వెంకట్, స్టేట్‌ఎక్స్ క్యూటివ్ ఇన్‌చార్జి సురేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ వీరస్వామిలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మదార్, డీన్ శివరాం, నాసా ఇన్‌చార్జి ఇర్ఫానా, విజయ్, పీఈటీ వెంకటేష్‌లు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సమక్షంలో తొర్మామిడి మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-బంట్వారం

మండల పరిధిలోని తోర్మామిడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మొగులయ్య, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు వెంకటేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింలు, వీరేశం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌కు ప్రజలు ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలనీ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాములు యాదవ్, రైతుబంధు మండలాధ్యక్షులు ఖాజా పాషా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

'నేడు సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయండి'



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో బుధవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు జగతి అశోక్, గురులు కోరారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బుధవారం మధ్యాహ్నం 12 గంటకు సభ ప్రారంభమవుతుందనిని యోజకవర్గంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. సీఎం కేసీ ఆర్‌తో పాటు శాసన మండల డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, భూగర్భ గనులశాఖ మంత్రి మహేందర్ రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు బానదేష్, శ్రీకాంత్ గౌడ్, శేఖర్, అంజి, ఆనంద్‌రెడ్డి, వెంకట్‌రాములు తదితరులున్నారు.

నేడు తాండూరులో ఆశీర్వాద సభ

- కనీవినీ ఎరుగని రీతిలో తాండూరులో జనసమీకరణ
- సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణం పురుషోత్తంరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభకు అదిరిపోయే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నాయకత్వంలో బుధవారం ఉదయం 11 గంటలకు జరిగే ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని సీఎంతో ఇతర ముఖ్యనేతలు పాల్గొంటారని తెలిపారు. పట్టణంలోని విలియమూన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆశీర్వాద సభకు భారీ ఎత్తున జనసమీకరణ చేస్తున్నామన్నారు. తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా కనీవీని ఎరుగని రీతిలో సుమారు 75 వేల మందితో సభ నిర్వహిస్తామన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున భారీ సంఖ్యలో హాజరై చేయాలని తెలిపారు.

నేడు ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గోపాల్ గౌడ్



నవతెలంగాణ-దోమ

పరిగి పట్టణంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా గులాబీ దళపతి కేసీఆర్ హాజరువుతున్నారని మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీ ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలనీ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గోపాల్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ..ఎన్నికలు ప్రచా రంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభకు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు హాజరువుతారని తెలిపారు. పరిగి పట్టణంలోని జింఖనా గ్రౌండ్‌లో సభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి సీఎం కేసీఆర్‌తో పాటు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మంత్రి పట్నం మహేం దర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వీరేష్ హాజరువుతారన్నారు. మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీఎత్తున హాజరైపై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎన్నికల చట్టంలోని సెక్షన్ 49పి ప్రజలకు అవగాహనుండాలి

- మండల ఉపాధ్యాక్షులు ఎల్పినరసింహులు



నవతెలంగాణ-దోమ

ఎన్నికలు సమీపిస్తున్నా నేపథ్యంలో ఎన్నికల చట్టంలోని సెక్షన్ 49పీ ప్రజలకు అవగా హన ఉండాలని సమాచార హక్కు రక్షణ చట్టం-2005 మండల ఉపాధ్యాక్షులు ఎల్పి. నరసింహులు మంగళవా రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సమీపిస్తున్నందున ఓట రు జాబితాలో తమ పేరు నమో దు కాకపోవడం నమోదైన ఓటు మిస్ కావడం పోలింగ్ బూత్‌కు వెళ్లేసరికి ఓటర్‌కు తెలియకుండా ముందే ఓటు వేసినట్లు చూపించడం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతుంటాయి. నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం1961లో తీసుకవచ్చిన సెక్షన్ 49పి గురించి తెలుసుకుంటే అనేక సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. మన ఓటు ముందే వేసినట్టు ఓటరు గుర్తించితే ఓటు తీసేయాలని సంబంధిత అధికారులను కోరే అవకాశం భారత ఎన్నికల సంఘం 1961లో తీసుకవచ్చిన సెక్షన్ 49పీ పౌరులకు వర్తిస్తుందని పేర్కొన్నారు.

సైనికుల్లా పనిచేస్తూ ఎమ్మెల్యే ఆనంద్‌ను గెలిపించాలి

- బూత్ లెవెల్ ఇన్‌చార్జీలు అప్రమత్తంగా ఉండాలి
- బూత్ కమిటీ ఇన్‌చార్జిలా సమావేశంలో ఎంపీ రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-మర్పల్లి

బీఆర్ఎస్ ప్రతి కార్యకర్తా, బూత్ కమిటీల ఇన్‌చార్జీలు, నాయకులు సైనికుల్లా పన చేస్తూ మరోసారి మెతుకు ఆనంద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంసీఏ ఫంక్షన్ హాల్లో మంగళవారం బూత్ కమిటీ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసేలా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు అందించే పథకాలు అభివృద్ధి ఎలా ఉంది తెలంగాణలో ఎలా ఉంది అని ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. పార్టీ బలహీనంగా ఉన్న గ్రామాల్లో వార్డుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఓట్లు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. బూత్ లెవెల్ ఇన్‌చార్జీలు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు బూత్ లెవెల్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

'ముజాహిద్‌పూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలి'



నవతెలంగాణ-కుల్కచర్ల

ముజాహిద్‌పూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని మండల సాధన కమిటీ అధ్యక్షుడు శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ముజాహిద్‌పూర్ నూతన మండలం ఏర్పాటుపై స్పష్టమైన హామీ అన్ని పార్టీల నుండి రావాలన్నారు. నేడు పరిగి పట్టణంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభలోనైనా నూతన మండలం ఏర్పాటుపై మండల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రకటన చేయించాలన్నారు. ఇప్పటికైనా స్పష్టమైన హామీ ఇవ్వకుంటే మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థులను అడ్డుకుంటామని హెచ్చరించారు. దోమ మండలం నుంచి 6 గ్రామాలు కుల్కచర్ల మండలం నుంచి 6 గ్రామాలు కలిపి ముజాహిద్ పూర్ నూతన మండలం ఏర్పాటు కావాలన్నారు. కార్యక్రమంలో మండల సాధన కమిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, శేఖర్ సభ్యులు కేశవులు, భీమయ్య, అంజి, సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నా బిడ్డకు మరోసారి అవకాశం ఇవ్వండి

- ప్రజా సేవకు అంకితం చేస్తా
- బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ ప్రమోదిని దేవి





నవతెలంగాణ-పెద్దేముల్

'నా బిడ్డ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని ఆదరించి మరోసారి అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గ ప్రజలందరినీ అక్కున చేర్చుకుంటానని, ఎన్నికల్లో ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపిస్తే, ప్రజాసేవకు అంకితం చేస్తానని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తల్లి జడ్పీటీసీ ప్రమోదిని చెప్పారు. మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే తల్లి ప్రమోదిని గాజీపూర్, పెద్దేముల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో రోహిత్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ...రోహిత్‌రెడ్డిని గెలిపించే బాధ్యత మీదేనన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలంతా సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని ధీమ వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, సంక్షేమ పథకాలు అమలుతో ప్రజలందరూ ప్రభుత్వానికి దగ్గరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులు వెంకటేష్ చారి, సర్పంచ్ వీరప్ప, మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు, నేతలు నరేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గౌస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరుకున్న ఆకారపు కృష్ణ, పుష్ప దంపతులు



నవతెలంగాణ-పరిగి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొప్పుల ప్రతిమారెడ్డి అన్నారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఆకారపు కృష్ణ, పుష్ప దంపతులు మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలో కొప్పుల ప్రతిమారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కొప్పుల ప్రతిమారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. నేడు సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందుతున్నాయన్నారు. కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ వర్తించదా..?





నవతెలంగాణ-దోమ

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా దోమ మండల కేంద్రంలో ఓ కిరాణా దుకాణం, ఇళ్ల గోడలకు కాంగ్రెస్, బీజేపీ నాయకుల వాల్ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. ఆయా పార్టీల నాయకులు ఆ పార్టీ నాయకులకు ఎన్నికల కోడ్ వర్తించదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులపై చర్యలు తీసుకోవాలని ఆయా పార్టీల నాయకులు కోరుతున్నారు.





కాంగ్రెస్‌తోనే అందరికీ సంక్షేమ పథకాలు

- మాజీ సర్పంచ్ గుర్రం కరుణశ్రీ కేశవులు
- కసిరెడ్డికి మద్దతుగా ఆమనగల్ మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆమనగల్ మాజీ సర్పంచ్ గుర్రం కరుణశ్రీ కేశవులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా మంగళవారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయన్‌పల్లి తాండా, విఠాయిపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, 24 గంటలు విద్యుత్ సరఫరాతో పాటు ప్రతి ఒక్కరికీ రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.15 లు పెట్టుబడి సాయంతో పాటు సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధర, ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి తదితర వాటిని కాంగ్రెస్ అమలు చేస్తుందని వారు చెప్పుకొచ్చారు. కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని వారు పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు వస్పుల జంగయ్య జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ అబ్దుల్ ఖాదర్ అవ్వారి శివలింగం అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అలీం యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్ సోషల్ మీడియా కన్వీనర్ నాజర్ ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు ఫరీద్ నాయకులు కరీం మహేష్ బాబా రాగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కసిరెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు

కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు వరప్రసాద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకూ చేరవేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యానికి కరాటే అవసరం

- మున్సిపల్ కౌన్సిలర్ భాస్కర్
- విక్టరీ శోటోకన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రీటింగ్ టెస్టులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రతి వ్యక్తి తన ఆత్మస్థైర్యానికి కరాటే ఎంతో అవసరమని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ భాస్కర్ అన్నారు. ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి గార్డెన్‌లో విక్టరీ శోటోకన్ కరాటే అసోసియేషన్ డో ఇండియా మాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రీటింగ్ టెస్టులను నిర్వహించారు. ఈ బెల్ టెస్ట్‌కు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. నేటి పరిస్థితుల్లో కరాటే నేర్చుకోవడం చాలా అవసరమన్నారు. ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు దోహదం చేస్తుందని చెప్పారు. కరాటే నేర్చుకోవడం వల్ల మెడల్స్ సాధించి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. కరాటే మాస్టర్ శ్రీనివాస్, వెంకటేష్ గత 25 సంవత్సరాలుగా కరాటే వృత్తిలో కొనసాగుతున్నారని చెప్పారు. విద్యార్థులను క్రమశిక్షణతో ఉన్నత స్థానంలో ఉండేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. బెల్టు గ్రేడింగ్ టెస్ట్‌లో చీఫ్ ఎగ్జామినర్ మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ మార్షల్ శిక్షణ ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. ప్రధానంగా మహిళలకు చాలా ఉపయోగపడుతుందని



చెప్పారు. సమాజంలో రోడ్డుపై మహిళలు వెళ్లాలంటే ఎంతో భయంతో వణికిపోతున్నారన్నారు. ఇలాంటి శిక్షణ నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. కరాటే స్పోర్ట్స్‌లో గుర్తింపు పొందిన సంస్థని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కరాటేని గుర్తించారని చెప్పారు. సర్టిఫికెట్ ఉపయోగపడు తుందని తెలియజేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సేవకులు రవీందర్ రెడ్డి , గ్రేడింగ్ టెస్ట్ మాస్టర్లు ఎం సంజయ్, ఎం వెంకటేష్, కే ప్రసాద్ గౌడ్, మహేష్, పవన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు

- కొడిచర్ల తండాలో బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం
- మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంతోష్ నాయక్

నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంతోష్ నాయక్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన కొడి చర్ల తండాలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు వాటి ఫలాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు గంటల కరెంటు సరిపోతుంది అంటున్న కాంగ్రెస్ కావాలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ కావాలో తేల్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేసీఆర్ భరోసార, సౌబాగ్య లక్ష్మి తదితర పథకాల గురించి ప్రజలకు వివరించి ఓటర్లను ఆకట్టుకున్నారు. రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలు రైతన్నల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధి సాధించుకునేందుకు మరోకసారి బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని ఆయన ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ విభిన్న రంగాల్లో అభివృద్ధి సాధించిందని



తెలిపారు. ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో అభివృద్ధికి చిహ్నామైన కారు గుర్తుపై ఓటేసి అంజన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోహన్ నాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రఘు వర్ధన్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు బిచ్చా నాయక్, శంకర్ నాయక్, సూర్య నాయక్, రవి నాయక్, తౌరియా నాయక్, బసు నాయక్, దేవ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని మంగళవారం గట్టుఇప్పలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వరి కుప్పల రాములమ్మ తెల్లవారుజామున అకస్మాత్తుగా మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు ముకురాల అశోక్ గౌడ్ ద్వారా, జడ్పీటీసీ వెంకటేశ్ బాధిత కుటుంబానికి రూ. 3 వేలు అందజేశారు. కార్యక్రమంలో మోకురాల ఆంజనేయ గౌడ్, కావాలి కృష్ణ, శెట్టి రాజశేఖర్, నాగేష్ యాదవ్, వడ్డే శ్రీశైలం, ఆంజనేయులు, నరసింహ, వడ్డే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి జడ్పీటీసీ ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామానికి చెందిన జంగం శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తనవంతు తక్షణ సహాయంగా మృతుని కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ జిల్లా కమిటీ సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్, సర్పంచ్లు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, యాదయ్య ఉపసర్పంచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



బండ్లగూడలోఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ రోడ్ షో

నవతెలంగాణ-గండిపేట్

వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం గండిపేట్ మండలం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గంధంగూడ నుంచి హైదర్షాకోట్ ప్రధాన రహదారి వరకు కార్యకర్తలతో కలిసి రోడ్డు షోలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమానికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, అధ్యక్షులు గోకరి సురేష్, సహకార సంఘం చైర్మన్ రాందాస్, కార్పొరేటర్లు సంతోషిరాజీరెడ్డి, రవీందర్‌రెడ్డి, పద్మావతిపాండు, అస్లాంబీన్, సాగర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మాలకీరత్నం, నాయకులు నాగరాజు. పాండు, సాయిబాబ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





జూలపల్లిలో భారీగా మద్యం పట్టివేత

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో రూ.19 లక్షల 38 వేలు విలువచేసే మద్యాన్ని పట్టుకున్నట్టు ఎలక్షన్ అడిషనల్ డీసీపీ నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. విశ్వసనీయ సమాచారం మేరకు జూలపల్లి గ్రామంలోని జైపాల్‌రెడ్డి ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేసి 1762 లీటర్ల లిక్కరును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. దాని విలువ సుమారు రూ. 19 లక్షల 38 వేలు ఉంటుందని తెలిపారు. జైపాల్ రెడ్డి. లక్ష్మారెడ్డి యాదయ్య, రాజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మినా, తరలించిన కేసులు తప్పవని తెలిపారు. ఎన్నికల సందర్భంగా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆమనగల్ సిఐ వెంకటేశ్వర్లు. తలకొండపల్లి ఎస్ఐ శ్రీనివాస్. పోలీస్ సిబ్బంది, ఎఫ్ఎస్‌టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఎన్నికల ఇన్‌చార్జి ఏసీపీ చంద్రకుమార్

నవతెలంగాణ-కేశంపేట



రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛయుతంగా వినియోగించుకోవాలని కొత్తూరు, నందిగామ, కేశంపేట ఎన్నికల ఇన్‌చార్జి ఏసీపీ చంద్రకుమార్ ప్రజలకు సూచించారు. మంగళవారం మండలంలోని 43 పోలింగ్ స్టేషన్లను ఎస్ఐ బీఎస్ఎస్ వరప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. తొమ్మిది రేకుల గ్రామంలో ఏసిపి చంద్రకుమార్ ఓటు హక్కుపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఎలాంటి భయాందోళనకు గురిచేసిన పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం పోలింగ్ స్టేషన్లోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్
- మున్సిపాలిటీ పరిధిలో రోడ్ షోలో ప్రజల నీరాజనం
- గెలుపు కాదు మెజారిటీ సాధిస్తామని ధీమా
- ప్రతి ఓటూ కీలకమైంది కార్యకర్తలు అంతా సైనికుల్లా పనిచేయాలని పిలుపు

నవతెలంగాణ-శంషాబాద్

స్వరాష్ట్రం ఏర్పాటు తరువాత గడిచిన 10 ఏండ్లలో రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా నిలిపి మిగతా రాష్ట్రాలు తెలంగాణ వైపు చూసే పరిస్థితి కల్పించిందన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్‌గౌడ్ తెలిపారు. చేసిన అభివృద్ధిని చూసి మళ్లీ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలు గుర్తుకి ఓటు వేసి గెలిపించడానికి సిద్ధమైపోయారని తన గెలుపు సమస్య కానేకాదని, మెజారిటీ కోసమే తను ప్రచారం చేస్తున్నానని తెలిపారు. మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీ, కొత్వాల్ గూడ, ఎయిర్‌పోర్టు కాలనీ, గొల్లపల్లి, తొండుపల్లి, ఊటుపల్లి, ఇంద్రనగర్ దొడ్డి, రాళ్లగూడ, మధురానగర్, ఆర్బి నగర్ ప్రాంతాలలో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. రోడ్ షోలలో పార్టీ శ్రేణులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అడుగడుగున నీరాజనం పలికారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గెలవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన చిన్న గొల్లపల్లిలో కౌన్సిలర్ చెన్నం అశోక్ అధ్యక్షతన నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతూ 2014 కంటే ముందు తెలంగాణ ఎట్లా ఉందో సీఎం కేసీఆర్ నేతృత్వంలో 2023 వరకు జరిగిన అభివృద్ధి ఎలా ఉందో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కాలనీలో సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, మంచినీటి సౌకర్యం, పార్కులు, స్మశాన వాటికలు, అభివృద్ధి చేశామని తెలిపారు. వందల కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు మరింత ముందుకు సాగాలంటే మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. ప్రజలు ఆశీర్వదించి తనను ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిపించినందుకు రుణపడి ఉంటానని తెలిపారు. చేసిన అభివృద్ధి పనులను గుర్తించిన సీఎం కేసీఆర్ నాలుగో సారి తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారని తెలిపారు. తనను ఆశీర్వదించి ప్రజలు మరోసారి గెలిపిస్తే అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ నెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలను మాయమాటలు చెప్పి మభ్యపెట్టి దోచుకునే కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్. గణేష్ గుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ కె సుష్మ మహేందర్‌రెడ్డి వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ కౌన్సిలర్లు చిన్నం అశోక్ పి రాణి యాదయ్య లావణ్య శ్రీనివాస్ గౌడ్ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ ఈఅజయ్ వై. కుమార్, స్రవంతి శ్రీకాంత్‌రెడ్డి పుష్పలత బుచ్చిరెడ్డి, మునగాల అమృత, కో ఆప్షన్ సభ్యులు కవిత ప్రసాద్, సంతోషప్రభాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కే. చంద్ర రెడ్డి, ఏఎంసి చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మంచర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు బక్క రత్నం, జిట్టె సిద్దులు మాజీ ఉపసర్పంచ్ కృష్ణ కుమార్, పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్, మడపతి పరమేశ్వరి, దీపమల్లేష్ పాల్గొన్నారు.





అభివృద్ధి కావాలంటే మంచిరెడ్డిని గెలిపించాలి

- మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కూతురు సీతల్‌రెడ్డి
- తుర్కగూడలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కూతురు సీతల్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మహిళలకు బొట్టు పెట్టి ఓట్లను అభ్యర్థించారు. ఈ ప్రాంతం మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాయకత్వంలోనే అభివృద్ధి చెందిందన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఇతర పార్టీలను నమ్మి మోస పోవద్దన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు నేరుగా అందుతున్నాయని చెప్పారు. వాటిని దూరం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పవిత్రకుమార్, ఎంపీటీసీ భరత్‌రెడ్డి, పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రజా సంక్షేమానికే ఓటు వేయాలి









- బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్

ప్రజా సంక్షేమం, అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని గండిపేట్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహ, బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీలోని నార్సింగి, కోకాపేట్, ఖానాపూర్, వట్టినాగులపల్లి, గౌలిదొడ్డి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మరోసారి గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, వంటి సంక్షేమ పథకాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం అభ్యర్థులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. కేసీఆర్ హయంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్ కె. ఉషారాణి, శివారెడ్డి, పత్తి ప్రవీణ్‌కుమార్, పత్తి శ్రీకాంత్‌రావ్, మాజీ ఎంపీటీసీలు నాగేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు బ్యాగరి విష్ణువర్ధన్, పర్వేద రాజు, మల్లేష్‌యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, రామ్‌యాదవ్, రామేశ్వరం విశ్వనాథ్, గణేష్, జితేందర్, రాజుకుమార్, మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన ఎంఐఎం మండలాధ్యక్షులు ఎస్‌కె ముక్తార్ పాషా

గండిపేట్ మండలంలో ఎంఐఎం పార్టీకి భారీ షాక్ తగిలింది. గండిపేట్ ఎంఐఎం మండలాధ్యక్షులు ఎస్‌కె ముక్తార్ పాషా బీఆర్ఎస్‌లో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లో ఎంఐఎం, బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటమి తప్పదన్నారు. నాలుగో సారి ఎమ్మెల్యేగా తమను ప్రజలు ఆశీర్వాదిస్తారన్నారు. ప్రజల సేవకుడిగా ఉండి మరింత అభివృద్ధి పనులను చేపడుతామని తెలిపారు. బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి ఆశీస్సులతో 'పైలట్'కు మరోసారి విజయం

- అన్నదాన కార్యక్రమంలో రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్





నవతెలంగాణ-తాండూరు

శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి మరోసారి ఘన విజయం సాధించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అన్నారు. మంగళవారం తాండూర్ పట్టణం ఆదర్శనగర్ పాతకుంటలోని శ్రీకట్ట మైసమ్మ ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి హాజరై ప్రారంభించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ..కట్ట మైసమ్మ కరుణా కటాక్షాలతో పైలట్ రోహిత్ రెడ్డి మరోసారి ఘన విజయం సాధిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాములు పాపయ్య, చందర్, సుధాకర్ మెకానిక్, చందర్ ముదిరాజ్, నర్సింలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే అభివృద్ధి బాటలో ముందున్న రాష్ట్రం తెలంగాణ



- ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-బంట్వారం

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిల పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మళ్ళీ కేసీఆర్ సీఎంగా రావాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన బూత్ లెవల్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలయ్యాయన్నారు. కారుకు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను గెలిపించి సీఎం కెసిఆర్‌ను మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం, జిల్లా ఎంపీటీసీల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రాములు యాదవ్, రైతు బంధు మండల అధ్యక్షులు ఖాజా పాషా, పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు అల్లపురం శ్రీనివాస్, మబ్బు రాజు, సీనియర్ నాయకులు సిరంపురం అనంతయ్య, మండల, గ్రామనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు

- మండలాధ్యక్షులు రాజు నాయక్, మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి





నవతెలంగాణ-ధారూరు

బీఆర్ఎస్ అభివృద్ధిని చూసే పార్టీలో చేరుతున్నారని మండలాధ్యక్షులు రాజు నాయక్, మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన యువకులు మంగళ వారం డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో ధారూర్ స్టార్ ఫంక్షన్ హాల్లో మండల నాయకులతో కలిసి పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ..బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను జనాలకు వివరిస్తూ నిరంతరం పార్టీ గెలుపు కోసం పాటుపడాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని పార్టీలో చేరిన వారు తెలిపారు. పార్టీలోకి జి. మహేష్, పి.అశోక్, పి.కళ్యాణ్, బంటు, అనిల్ కుమార్, పి.శివకుమార్, మంత్రి ఉలేందర్, కే.నగేష్, కే వినోద్ కుమార్ చేరారు. కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మీ ఆశీర్వాదమే విజయానికి పునాది





- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

జరగబోయే ఎన్నికల్లో తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి ఆర్తి రెడ్డి కోరారు. మంగళవారం తాండూరు పట్టణంలోని 27వ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ కరపత్రాలను పంచి కారు గుర్తును గుర్తించుకోవాలన్నారు. ప్రజల ఆశీర్వాదంతో, యువకులు అభిమానంతో ఓటేసి ఎన్నికల్లో రోహిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించాలన్నారు. ప్రజా ఆశీర్వాదమే పైలెట్ రోహిత్ రెడ్డి విజయానికి పునాదని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్, పొట్లి మహారాజ్ టెంపుల్ చైర్మన్ భాను కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా శ్రీనివాస్ చారి, కౌన్సిలర్ సంగీత ఠాకుర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలి



- ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సతీమణి సబితా ఆనంద్



నవతెలంగాణ-మర్పల్లి

తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సతీమణి సవిత ఆనంద్ అన్నారు. మండలంలోని కొత్లపురం గ్రామంలో ఎంపీటీసీ కళావతి ప్రకాష్‌తో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కావాలం టే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆనంద్‌ను మరోసారి గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500లకు వంట గ్యాస్





- ధారూరు స్టేషన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోని ధారూరు స్టేషన్ గ్రామంలో గడపగడపకూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి వెళ్లి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ అందిస్తా మన్నారు. ఏడాదికి రూ.15000 రైతులకు సాయం అందజేస్తామన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్‌ను అధికా రంలోకి తీసుకురావాలని కోరారు. గ్రామనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిక



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని దామస్తపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్‌ల నుండి 30 మంది నాయకులు కార్యకర్తలు మంగళవారం యాదవరెడ్డి, శాంతికుమార్, అశోక్‌రెడ్డి, రాములు, మాణిక్యం, పురుషోత్తంరెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీ రం జిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వార్డు మెంబర్ జి కృష్ణారెడ్డి బీజేపీ, పి.గోవర్ధన్ రెడ్డి, సమ్మయ్య, దయాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, నరసింహారెడ్డి, విశాల్‌రెడ్డి, ఫిరోజ్, కుద్దుస్, నరేందర్ రెడ్డి, రామ్‌రెడ్డి, కాసిం, నర్సింలు, అరుణ్ కుమార్, ముఖేష్ రెడ్డి, నరేందర్, యాదగిరిలు బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీ రంజిత్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోవడం ఖాయం



- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితోనే అభివద్ధి సాధ్యం
- పాత తాండూరు యువత

రితేష్ రెడ్డి సమక్షంలో బీఅర్ఎస్ లో చేరిక

నవతెలంగాణ-తాండూరు

మోసపూరిత కాంగ్రెస్ మాటలను ఎవరూ నమ్మి మోసపోవద్దని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో పాత తాండూరు యువకులు, గోనూరు గ్రామానికి చెందిన 150 మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. పాత తాండూరు 16,18 వార్డుల యువకులు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మద్దతు తెలుపుతూ యువనాయకుడు రితేష్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో వలసల జోరు



నవతెలంగాణ-బంట్వారం

చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రానికి చెందిన బీజేపీకి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీ రంజిత్ రెడ్డి వారికి బీఆర్ఎస్ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఎంపీ మాట్లాడుతూ..నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం, మండలాధ్యక్షులు రాములు యా దవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చండీయాగం చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి దంపతులు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, సతీమణి ప్రతిమారెడ్డితో కలిసి మంగళవారం చండీయాగం నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణవాసులు పాల్గొ ని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



- పథకాలను వివరిస్తున్న నాగారం కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ధారూరు

మండల కేంద్రంలోని నాగారం కాంగ్రెస్ శ్రేణులు గ్రామంలో విస్తృతంగా పర్యటించి 6 గ్యారెంటీల కార్డుతో గడపగడపకూ వెళ్ళి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వికారాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసాద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ పెద్దలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'చెరుకు రైతు గుర్తుకు ఓటు వేద్దాం'



నవతెలంగాణ-తాండూరురూరల్

చెరుకు రైతు గుర్తుకు ఓటు వేసి సామాజిక తెలంగాణ సాధిద్దామని భార త చైతన్య యువజన పార్టీ అభ్యర్థి ధర్మపురం రామచంద్రయ్య అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు మండలం ఖాంజాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. చెరు కు రైతు గుర్తుకు ఓటు వేసి గెలిపించినట్లయితే సామాజిక తెలంగాణ సాధన కోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్రం ఏర్పడినా ఏండ్లు అవుతన్నా నిరుద్యోగులకు రైతులకు మేలు జరగలేదన్నారు. ప్రతి ఒక్కరూ చెరుకు రైతు గుర్తుకు ఓటు వేసి మద్దతు తెలిపా లన్నారు. భారత చైతన్య యోజన సంఘం నాయకులు ఉన్నారు

పైలెట్ రోహిత్ రెడ్డికే ముదిరాజుల మద్దతు



- ముదిరాజులను బీసీ(ఏ) లో చేరుస్తారని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్
- అఖిల భారత ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్

నవతెలంగాణ-తాండూరు

ముదిరాజుల సంపూర్ణ మద్దతు తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డి కేనని అఖిల భారత ముదిరాజుల మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ అన్నారు. మంగళవారం ఆయన తాండూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..బీసీల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు బీసీ భవన నిర్మా ణానికి రూ.2 కోట్ల మంజూరు చేసిన రోహిత్ రెడ్డికే ముదిరాజుల మద్దతు ఉంటుందన్నారు. తాండూరులో జరిగిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం ఘనవిజయం సాధించడానికి బట్టి ముది రాజుల ఐక్యత ఏంటో అర్థమైందన్నారు. రోహిత్ రెడ్డిని రెండోసారి గెలిపించాలని ముదిరాజులను కోరారు. కాసాని జ్ఞానేశ్వర్ ఆత్మీయ సమ్మేళనానికి అనారోగ్య కారణాల రీత్యా హాజరు కాలేకపోయారన్నారు. నేడు తాండూరులో జరగే ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ సభలో సభకు ఆయన వస్తారన్నారు. ఒకరిద్దరు ప్రత్యర్థి పార్టీల వ్యక్తులు చేసే ఆరోపణలను పట్టించుకోవద్దన్నారు. రోహిత్ రెడ్డితో అనేక ఏళ్లుగా ఆత్మీయ సంబంధం ఉందని, 2009లో ఆయన పార్టీ తరుపున పోటీ చేశార న్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలిచిన రోహిత్ రెడ్డి బీసీలను మర్చిపోకుండా రూ.2 కోట్లతో భవనాన్ని నిర్మిస్తానని చెప్పడం హర్షణీయమన్నారు. ముది రాజులను బీసీ (డీ) నుండి బీసీ (ఏ) లోకి మారిస్తే ముదిరాజు బిడ్డలకు విద్య, ఉద్యోగ రాజకీయ అవకా శాలు లభించేవన్నారు. విషయమై మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కృషి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ విషయమై ఎన్నికల అనంతరం సుప్రీంకోర్టు ఆదేశానుసారం ముదిరాజులను బీసీ (ఏ)లో చేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ కేవలం సెట్టింగ్ ఎమ్మెల్యేలకే తిరిగి టికెట్లను కేటాయించడం వల్ల, ముదిరాజ్‌లకి అవకాశం దక్కలేదన్నారు. అంతే తప్ప వేరే ఉద్దేశ్యం లేదన్నారు. తాండూరులో రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి చూసి ముదిరాజు సామాజిక వర్గం ఆయనకు సంపూర్ణ మద్దతు ఇస్తోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండవర్గాలకి పెద్ద పీట వేయనున్నట్లు చెప్పారు. ముదిరాజులకు సముచిత స్థానాన్ని ఇస్తాన ని సీఎం హామీ ఇచ్చారన్నారు. నియోజకవర్గంలో కారు గుర్తుపై ఓటేసి రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నట్లు చెప్పారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్, ముదిరాజ్ సంఘం నాయకులు ఆకుల రాములు, రాజ్‌కుమార్, ఎస్పి రవి, అనురాధ రవి, పరిమళ, వెంకటేష్ టైలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోనూరులో కాంగ్రెస్ కంచుకోటకు బీటలు

- వందమందితో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సతీష్
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూర్ రూరల్

తాండూరు మండలం గోనూరు గ్రామంలో కాంగ్రెస్‌కు బీటలు పడ్డాయి. మంగళవారం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాస నూర్ సతీష్ ఆధ్వర్యంలో 100 మంది యువకులతో పాటు మహిళలు కాంగ్రెస్‌ను వీడి ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ..50 ఏండ్లుగా గోనూరు గ్రామంలో కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఓటర్లంతా బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం, యువకులు శివకుమార్, సంజీవరెడ్డి, రాములు, అంతప్ప, మహిళలు, సునీత, లక్ష్మీ తదితరులు పార్టీలో చేరారు.



అభివృద్ధికి కట్టుబడిన బీఆర్ఎస్‌నే గెలిపించాలి

- బీఆర్ఎస్ నాయకులు సాయిలు



నవతెలంగాణ-కొడంగల్

అభివృద్ధికి కట్టుబడిన బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని మరోమారు గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు చిన్న నందిగామ సాయిలు అన్నారు. మండలం చిన్న నందిగామ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం అభివృద్ధికి కట్టుబడిన కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని, ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి మరో మారు నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న బీఆర్ఎస్‌నే ప్రజలు గెలిపించాలన్నారు.

ధరణీ పేరుతో కేసీఆర్ దగా





- నామా రూపాలు లేకుండా చేసిన అసైన్డ్ భూములు
- పది రోజుల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ప్రజలకు న్యాయం చేసి, మెచ్చిన పరిపాలన కొనసాగిస్తాం : కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- ఫుల్ జోష్‌లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం

నవతెలంగాణ-కందుకూరు

ధరణి పేరుతో కేసీఆర్ ప్రభుత్వం దగా చేశారని, పేదలకు, దళితులకు, బీసీలకు ఇందిరమ్మ ఇచ్చిన అసైన్డ్ భూములు, గుంజుకుని నట్టేట ముంచారని, విద్యా వ్యవస్థను నాశనం చేశారని పది రోజులలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేననీ బీఆర్ఎస్‌ను ఇంటికి తరలిస్తామని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండల మాదాపూర్, కొలనుకూడా, గాజుల బురుజు తండా, కటికపల్లి, గూడూరు, అన్నోజిగూడ, బేగరి కంచి, సార్ల రావులపల్లి పోతు బండతండా, కందుకూర్ చౌరస్తాలో కాంగ్రెస్ చేతి గుర్తుకే ఓటేసి, అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఊరూరా ప్రజల నుంచి ఆదరణ బాగా పెరిగిందన్నారు. ప్రజలు తండోపతండాలుగా కాంగ్రెస్‌లో చేరి, చేతి గుర్తుకు ఓటేస్తామని చెబుతున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ధరణి రద్దు చేస్తామని రైతులకు న్యాయం చేస్తామన్నారు. ధరణి పోర్టల్ రద్దు చేస్తామంటే కేసీఆర్‌కు దుఃఖం ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. ప్రగతి భవనాన్ని అంబేద్కర్ భవనంగా



మారుస్తామన్నారు. రెండుసార్లు తెలంగాణ రాష్ట్రంలో అధి.కారంలో ఉన్న బీఆర్ఎస్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎందుకు ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూ.500 కే సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఆడబిడ్డ పెండ్లికి రూ.లక్షా నగదుతో పాటు తులం బంగారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటేసి, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సభావాత్ కృష్ణానాయక్, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, మాజీ చైర్మెన్ సరికొండ మల్లేష్, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, మీడియా కన్వీనర్ సిద్దేశ్వరగౌడ్, వెంకట్‌రాంరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఒక్క అవకాశం భీంభరత్‌కు ఇవ్వండి

సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి





నవతెలంగాణ-చేవెళ్ల

ఒక్క అవకాశం కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే పామెన భీంభరత్‌కు ఇవ్వాలని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు, వెంకన్నగూడ తదితర గ్రామాల్లోని పలు కాలనీలలో తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్‌ను గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు నడుం బిగించి, నిద్రాహారాలు మాని అవినీతి ప్రభుత్వానికి చెక్ పెట్టే సమయం ఆసన్నమైందనీ, ఆ దిశగా కాంగ్రెస్ కార్యకర్తలంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనల్లో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు, పెరిగిపోయాయని, దొరతనం పెరిగిపోయిందని వాటికి స్వస్తి పలకాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం ఈ ఎన్నికలు వచ్చాయని, ఎక్కడా పొరపాటు చేయకుండా ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసేలా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో అరాచక పాలనకు అంతం పాడుతూ ప్రజల తీర్పుఉండాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గంలో తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని ప్రశాంతమైన జీవనానికి చేవెళ్లలో కాంగ్రెస్ అధికారంలోనికి రావడం ఎంతో అవసరమన్నారు. సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి సూచించిన సూచనలను తెలియజేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఒక యుద్ధ సైనికుల్లా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, చేతి గుర్తుకి ఓటు వేయించాలని చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండలాధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నరేందర్‌చారి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్‌గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఓబీసీఎల్ ప్రెసిడెంట్ సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండన్నోళ్ల రాంరెడ్డి, దుర్గ ప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

కాంగ్రెస్ నాయకులు జోసెఫ్



నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ జిల్లా నాయకులు జోసెఫ్ అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ధలో ఆయన మాట్లాడుతూ కొన్నేండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్నీ రంగాల్లో వెనుకబడిపోయిందన్నారు. ఫార్మాసిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ గతంలో ఇందిరమ్మ హాయంలో పేదలకు ఇచ్చిన భూములను అక్రమంగా గుంజుకుని, ఆ రైతులను భయభ్రాంతులకు గురిచేసి, వారి జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విషం వెదజల్లే ఫార్మా కంపెనీని పూర్తిగా రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి అధిక ఓట్లు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ హాయంలోనే పేదల ఆశయాలు నెరవేరుతాయన్నారు. రాష్ట్రంలో, ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్. రత్నం



నవతెలంగాణ-షాబాద్

దేశాన్ని కాంగ్రెస్, రాష్ట్రంలో బీఆర్ఎస్ కుటుంబ పాలన అవలంభించి, దోచుకుతిన్న పార్టీలను ఇంటికి సాగనంపుదామని, బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన బీజేపీని గెలిపించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్. రత్నం అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ, నరెడ్లగూడ, ఆస్పల్లిగూడ, ఎల్గొండగూడ, మీరాపూర్, చర్లగూడ, మరియాపూర్, అంతారం, కేసారం, కక్కులూర్, సర్దార్‌నగర్, కుర్వగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీలకు కులాల వర్గీకరణ చేస్తామన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ ఇచ్చారన్నారు. మహిళా టాయ్లెట్స్, బ్యాంక్ అకౌంట్లు, మహిళా పారిశ్రామిక వేత్తలకు పోత్రాహం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేవైఎం మండల అధ్యక్షుడు మహేష్, నాయకులు రవీందర్ రెడ్డి, మాణయ్య, మహేందర్, గోపాల్, మహేష్, క్యామ నారాయణ, జై పాల్ రెడ్డి, గురుస్వామి ఆయా గ్రామాల శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, బూత్ కమిటీల సభ్యులు తదితరులున్నారు.

బీజేపీ నాయకుల ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కందుకూరు


బీజేపీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మంగళవారం కందుకూరు మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పేదవాళ్ల బ్యాంకు ఖాతాలో రైతులకు కిషన్ యోజన పథకం కింద డబ్బులు జమ చేస్తున్నారనీ, రైతులు సద్వినియోగించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోనికి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, ఎంపీపీ మంద జ్యోతి, గంగుల కృష్ణారెడ్డి, సోమరాజు వెంకటేష్, గంగుల వెంకటరెడ్డి, నల్లబోలు నరసింహారెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



పోలీస్ కన్నా వయో వృద్ధులు మిన్న

- పోలీస్ పోలింగ్ 30శాతమే..!
- ఓటేసిన 364మంది పోలీసులు
- పోలింగ్ శాతం తగ్గడంతో మరో అవకాశం





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఓటు హక్కు అనేది వజ్రాయుదంలాంటిది. ఓటు వినియోగంలో విద్యావంతులు ముందుండాలి. తెలియని వారికి ఓటు విలువను వివరించాలి. కానీ దీనికి భిన్నంగా ఉంది విద్యావంతుల (పోలీసు సిబ్బంది) తీరు. పోలీస్ సిబ్బంది పోలింగ్ 30 శాతమే కావడంతో వారికి మరో అవకాశం ఇచ్చారు ఎన్నికల అధికారులు. నేడూ పోలింగ్ జరగనుంది. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవడంలో పోలీస్ సిబ్బంది కన్న వయో వృద్ధుల పోలింగ్ శాతమే ఎక్కువ అయ్యిందంటే విద్యావంతులే ఓటు హక్కు వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం అద్దం పడుతుంది.

పోలింగ్ విదుల్లో ఉండే పోలీసు సిబ్బందికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మొత్తం 1214 మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా వారు ఓటు వినియోగించుకునేందుకు మండల పరిషత్ లో కేంద్రం ఏర్పాటు చేశారు. అయితే 1214మంది ఓటర్లకు గాను కేవలం 364 మంది పోలీసు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో విద్యావంతులైన పోలీసులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో వెనకపడటం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పోలీసుల పోలింగ్ శాతం తగ్గడంతో ఓటును వినియోగించుకోని మిగితా పోలీసు సిబ్బందికి నేడు ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 9:00గంటల నుంచి మధ్యాహ్నం 5:00గంటల వరకు మరో అవకాశం ఉందని ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో 80 ఏండ్లకు పైబడిన వయో వృద్ధులకు తమ ఇంటి వద్దే ఓటు వినియోగించుకే అవకాశం ఉండడంతో దరఖాస్తు చేసుకున్న అర్హులైన 52 మందికి వయో వృద్ధులకు గాను 45 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు చెప్పారు. పోలింగ్ విధుల్లో ఉండే వివిధ శాఖల అధికారులు నేడు ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని శేరిగూడ గ్రామ పరిధిలో ఉన్న శ్రీఇందూ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉదయం 9:00గంటల నుంచి మధ్యాహ్నం 5:00గంటల సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కు వినియోగంలో విద్యావంతులు ముందుండాలని సూచించారు.





ఫార్మాసిటీ రద్దు కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి
- సింగారం, అయ్యవారిగూడ, నందివనపర్తి ల్లో రోడ్ షో
- సీఎం కేసీఆర్ పాలనలో పేదల బతుకులు ఆగమాగం
- కాంగ్రెస్ ఎన్నికల ప్రచార ర్యాలీకి తీన్మార్ మల్లన్న మద్దతు





నవతెలంగాణ-యాచారం

ఫార్మాసిటీ రద్దు కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి యాచారం మండల పరిధిలోని సింగారం, అయ్యవారిగూడ, నందివనపర్తి, యాచారం గ్రామాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార రోడ్ షో నిర్వహించారు. ఈ ప్రచార ర్యాలీకి తీన్మార్ మల్లన్న మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఫార్మా పేరుతో రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని మండిపడ్డారు. ఈ ప్రాంతం భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి స్థానిక ఎమ్మెల్యే కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. ఫార్మా ను పూర్తిగా రద్దు చేయాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ పరిపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు, రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు ఇందిరమ్మ భూములిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ స్కీం పథకాలను అమలు చేస్తుందని వివరించారు. పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ను గద్దెదించే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలియజేశారు. ఫార్మా బాధిత రైతులంతా కాంగ్రెస్‌కు అండగా నిలబడాలని కోరారు. ఫార్మా పోవాలంటే బీఆర్ఎస్‌ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మ ర్రి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, సర్పంచ్ గంగాబాయి లచ్చిరాం, ఉప సర్పంచ్ నక్క మహేందర్, నాయకులు వరికుప్పల సుధాకర్, మోటే శ్రీశైలం, సోహెబ్, చిత్తారి, నడ్డి విజయ్, రామకృష్ణ, నర్రే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయానికి కార్యాకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలి

- కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకురాలు (అబ్జర్వర్) జహీదా ఖాన్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకురాలు (అబ్జర్వర్) జహీదా ఖాన్, అన్నారు. మంగళవారం శంకర్‌పల్లిలో మున్సిపల్‌లోని గణేష్ నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ విజయానికి కార్య కర్తలు నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి ఆరు గ్యారెంటీ కార్డులు అమలు చేస్తామని హామీనిచ్చారు. మహిళలకు కూడా బస్సులో ఉచిత ప్రయాణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి పామేన జ్యోతి, రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింపుల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండకల్ జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏను గు రవీందర్ రెడ్డి, ఎజాస్, ప్రసాద్ రెడ్డి, బలవంత రెడ్డి, మోహన్ రెడ్డి, తౌఫిక్, సర్తాజ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్, బచ్చ గొల్ల శ్రీశైలం సింగపురం రామ్ చందర్, నసీరుద్దీన్ అంతపు అంతప్ప గూడ పెంటయ్య, కిష్టయ్య, కొండకల్ పెంటయ్య, అస్లాం, సిహెచ్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

పొల్కంపల్లిలో ..

సీపీఐ(ఎం) సానుభూతి పరుడు మృతి

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య సంతాపం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామ సీపీఐ(ఎం) సానుభూతి పరుడు, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి స్వామి తండ్రి పంది కాషయ్య ఆనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య మృతదేహాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామేల్, మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు ఎ వెంకటేష్, జగన్, నర్సింహా, వెంకటేష్ తదితరులున్నారు.

ఆర్‌బీ నగర్‌లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ రోడ్ షో



నవతెలంగాణ - శంషాబాద్

మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌బీ నగర్‌లో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్ గౌడ్ మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కే.సుష్మమహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ పుష్పలత బుచ్చిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సంతోష ప్రభాకర్, నాయకులు మంచర్ల మోహన్‌రావు, కొనమోళ్ళ శ్రీనివాస్, పరంధాములు, తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుకు హెచ్‌సీయూ విద్యార్థి సంఘుల నాయకుల మద్దతు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

పటాన్‌చెరు బీఎస్పీ అభ్యర్థి నీలం మధుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘ నాయకులు, దళిత విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు వివిధ విద్యార్థి సంఘాలకు చెందిన నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం బహుజన, బడుగు బలహీనర్గాల ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తూ, బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం పరితపించే నీలం మధును పార్టీలకు అతీతంగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివముదిరాజ్, జోగు రమేష్, ఎర్రోళ్ల అంజి, అసుర పరుశురాం, విమల, ప్రసన్న, త్రివేణి, మోజేస్, దివాకర్, జగదీష్, సురేష్, నవీన్, రఘు, వెంకటేష్, అజయ్, పరిశోధక, మాస్టర్స్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అబుదాబిలో నిర్వహించిన 'ప్రపంచ విధాన సదస్సు'లో పాల్గొన్న భారత్ ప్రతినిధులు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రపంచంలోని విభిన్న అంశాలపై 'ప్రపంచ విధాన సదస్సు' 16వ ఎడిషన్ ఇటీవల దుబాయిలో జరిగింది. ఐదు ఖండాలలోని ఆలోచనా నాయకులు, విధాన రూపకర్తలు హాజరయ్యారు. భారత్ నుంచి ఈ సమావేశంలో నలుగురు ప్రతినిధులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు.. వీరిలో పశ్చిమ బెంగాల్ మాజీ గవర్నర్, ఎన్ఎస్ఏ ఎంకే నారాయణన్, మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ మల్లికార్జున్ కుమారుడు, సోషల్ ఎంట్రప్రెన్యూర్ మను మల్లికార్జున్, నరేంద్ర తనేజా, టోబీ సైమన్ ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఏఐ, గ్లోబల్ హెల్త్, ఆహార భద్రత, ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలోని సంక్షోభం తదితర ప్రపంచంలో ప్రాముఖ్యత కలిగిన అంశాలను ఈ సమావేశం చర్చించింది. మరియం అల్-మ్హీరి (యూఏఈ వాతావరణ మార్పులు, పర్యావరణ మంత్రి), డిమైత్రో కులెబా (విదేశాంగ మంత్రి, ఉక్రెయిన్), జీన్-క్లాడ్ ట్రిచెట్ (యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు) వంటి అతిథులు ఉన్నారు. డాక్టర్ బొగ్డాన్ క్లిచ్ (సెనేటర్, మాజీ రక్షణ మంత్రి, పోలాండ్), డాక్టర్ జాన్ లిప్స్కీ (జాన్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయంలోని ఫారిన్ పాలసీ ఇన్స్టిట్యూట్ సీనియర్ ఫెలో, ఎస్ఏఐఎస్) ఉన్నారు.

శంషాబాద్ మండలంలో దూసుకుపోతున్న కారు

- నర్కూడలో బీఆర్ఎస్ ప్రచార హోరు
- లక్ష మెజారిటీ ఖాయం
- జడ్పీటీసీ తన్వి రాజు, ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్



నవతెలంగాణ-శంషాబాద్

మండలంలో అన్ని గ్రామాల్లో కారు ప్రచార హోరు పెరిగింది. బీఆర్ఎస్ శ్రేణులు ఆయా గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో జడ్పీటీసీ నీరటి తన్వి రాజు, ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నీలం మోహన్ నాయక్ విస్తత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నీటి శేఖర్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్లు బుర్కుంట సతీష్, బొమ్మ దవణాకర్ గౌడ్, చౌదర్ గూడ సర్పంచ్ కటికల రాజ్‌కుమార్, సందనవెల్లి శ్రీనివాస్, గుండాల విశ్వనాథం, హీరేకార్ శివాజీ, నీరటి అశోక్, నీరటి కృష్ణ నీరటి మహేష్, టి. కుమార్‌గౌడ్, తాళ్ల శ్రీనివాస్, లింగం భిక్షపతి, పర్వతం వెంకటయ్య, చెంగలి రాజు, లింగం నవీన్, బక్క సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.







మృతదేహానికి బీఆర్ఎస్ నాయకుల నివాళి



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గడ్డమీది తాండ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ తండ్రి ధీప్లా నాయక్ మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మంగళవారం గ్రామానికి వచ్చి ధీప్లా నాయక్ మృతదేహానికి నివాళి అర్పించారు. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, బీఆర్ఎస్ నాయకులు దశరథ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

'ఎన్ని' కళలు

ఇస్త్రీ చేసి.. ఓట్లు అభ్యర్థించి..





ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఓ హొటల్‌లో ఛాయ్ పోశారు. ఓ ఇంట్లో బట్టలు ఇస్త్రీ చేసి ఓట్లు అభ్యర్థించారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఓట్ల ముచ్చట్లు

ఎవరికోసం ఎవరు

ఎవరి కోసం ఎవరు-దీనికోసం ఎవరు?
కులం కోసం ఒకడు - మతం కోసం ఒకడు,
బంధు కోసం ఒకడు -
బలగం కోసం ఒకడు,
రాజ్యం కోసం ఒకడు - పదవి కోసం ఒకడు,
వర్గం కోసం ఒకడు -
వర్గీకరణ కోసం ఒకడు,
నిర్ణయం కోసం ఒకడు - నియంతృత్వం
కోసం ఒకడు,
కలిమి కోసం ఒకడు - బలిమి కోసం ఒకడు,
అరువు కోసం ఒకడు -
ఆదరణ కోసం ఒకడు,
అన్నిటి కోసం అందరూ ఉన్నారు కానీ,
ప్రజల మధ్య తిరిగే సరైన
పాలకుడు లేక పాయె..
కానీ... కానీ...
ఒకడి నాటు సారాకు అందరూ
అవినీతిపరుల సంఘం అంతా ఒకటే...

- ఎర్రగోకుల మధు